మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

## సమగ్ర శిక్ష అభియాన్ పోస్టుల కౌన్సిలింగ్ పూర్తి:డీఈఓ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 11 ప్రభాతవార్త:** విద్యాశాఖలో పెండింగ్‌లోని 21 సమగ్ర శిక్షా అభియాన్ పోస్టుల భర్తీకి మంగళవారం కలెక్టరేట్‌లోని డీఈఓ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ ఉష, డీఈఓ గోవిందరాజులు కౌన్సిలింగ్ నిర్వహించి నియామక పత్రాలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మేరకు సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం డాటా ఎంట్రీ ఆపరేటర్, సిస్టం ఎనాలసిస్ట్, ఎంఐ ఎస్‌కో ఆర్డినేటర్, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్, ఇంక్లూసివ్ ఎడ్యూకేషన్ రిసోర్స్ పర్సన్ పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేసేందుకు ప్రభుత్వం 2019న నవంబర్‌లో నోటిఫికేషన్ జారీ చేసింది. అప్పట్లో ధరఖాస్తులు స్వీకరించి రాత పరీక్ష కూడా నిర్వహించారు. మెరిట్ జాబితాను సైతం ప్రకటించారు. రాష్ట్ర విద్యశాఖ అనివార్య కారణాలతో ఈ నియామక ప్రక్రియను నిలిపివేసింది. ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని 21 పోస్టులకు సంబంధించి 17 మంది అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి జిల్లా కలెక్టర్ ఆమోదంతో నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ నూరుద్దీన్, కోఆర్డినేటర్ బరుపటి వెంకటయ్య, అసిస్టెంట్ స్టాటిసికల్ ఆఫీసర్ మురళీధర్‌రెడ్డి, జెడ్పీ సూపరింటెండెంట్ యూసుఫ్, సెక్షన్‌క్లర్క్ పవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.



అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

## టీఎస్ ఆర్టీసీ టీ9 టిక్కెట్ ప్రయాణీకులకు గుడ్‌న్యూస్..

**- గ్రామీణ ప్రయాణీకులకు టీ9 టికెట్ అమలు - మహిళలు, వయోవృద్ధులకు అవకాశం**

**- రూ.100 చెల్లిస్తే 60 కిలో మీటర్లు పోయిరావచ్చు..**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 11 ప్రభాతవార్త:** టీఎస్ ఆర్టీసీ ఇటీవల ప్రవేశ పెట్టిన టీ9 టికెట్ ప్రయాణీకులకు గుడ్‌న్యూస్ చెప్పింది. గ్రామీణ, పట్టణ ప్రయాణీకుల ఆర్థిక భారం తగ్గించేందుకు టీ-9 టికెట్ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్ల కోసం తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన టీ9 టికెట్ ప్రయాణ సమయాన్ని పెంచింది. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వర్తిస్తుందని టీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. గతంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే ఈ టికెట్ చెల్లుబాటు అయ్యేది. ప్రయాణీకుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ టికెట్‌ను సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరక పెంచుతూ సంస్థ నిర్ణయం తీసుకుందని, నాగర్కర్నూల్ డిపో మేనేజర్ ధరమ్‌సింగ్ తెలిపారు. టి9 టికెట్‌తో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లోను ప్రయాణించే వెసులుబాటు టీఎస్ ఆర్టీసీ కల్పించిందన్నారు. రూ.100 చెల్లించి ఈ టికెట్‌ను కొనుగోలు చేసిన ప్రాణీకులు తిరుగు ప్రయాణంలో రూ.20 కాంబి టికెట్ వర్తిస్తుందన్నారు. టీ9 టికెట్ సవరణ సమయాలు, రూ.20 కాంబి టికెట్ ఆదివారం నుంచి అమలులోకి వచ్చాయన్నారు. పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, సీనియర్ సీటిజన్స్ కోసం టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం టీ-9 టికెట్‌ను ప్రవేశ పెట్టిందని, ఈ టికెట్‌తో రూ.100 చెల్లించి 60 కిలో మీటర్ల పరిధిలో ఒక్కసారి రానుపోను ప్రయాణం చేయవచ్చునని మంగళవారం ఉదయం 9 గంటలకు నాగర్‌కర్నూల్ డిపోకు చెందిన టీఎస్ 31 టీ 0555 కండక్టర్ వి.ఎస్.గౌడ్ 152698 సర్వీస్ నెంబరు కండక్టర్ మహబూబ్‌నగర్ నుంచి నాగర్‌కర్నూల్‌కు ప్రయాణించే మహిళ 58 పైబడిన ఉద్యోగులకు టి9 టికెట్ గురించి వివరించి 100ల టికెట్‌ను అందజేశారు. మహిళా మరియు 58 పైబడిన ఉద్యోగస్థులకు ఈ అవకాశం ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆర్టీసీ తీసుకున్న నిర్ణయంపై ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



టీ 9 టికెట్ అందజేస్తున్న దృశ్యం

## పునరావాస కేంద్రాల్లో వసతులు కల్పించాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 11 ప్రభాతవార్త :** పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన పునరావాస కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాల భవనాలు, అంగన్‌వాడి కేంద్రాల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవినా యక్ అన్నారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో వివిధ ప్రాజెక్టుల కింద మిగిలి పోయిన భూసేకరణ, పునరావాస కేంద్రాలలో వసతుల కల్పనపై ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింద కెనాల్స్‌కు సంబంధించి భూసేకరణ అవార్డులను వెంటనే పాస్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, వివిధ కారణాల వల్ల నిలిచిపోయిన అవార్డుల విషయంలో సంబంధిత ఎమ్మెల్యే సహకారంతో రైతులతో మాట్లాడి త్వరితగతిన భూములు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా వల్లూరు, ఉదండాపూర్ పునరావాస కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనల్లో భాగంగా ముందుగా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చూడాలని, ముఖ్యంగా రహదారులు, మురికి కాలువలు, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఆర్‌అండ్‌ఆర్ కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాల భవనాలు, అంగన్‌వాడి కేంద్రాల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులతో పాటు సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. జాతీయ రహదారికి సంబంధించి అవార్డులు పాసైన చోట లబ్దిదారుల అకౌంట్ నంబర్లు, ఆధార్ వివరాలను నమోదుచేయాలని ఆదేశించారు. కోయిల్‌సాగర్‌కు సంబంధించి ఎత్తిపోతలపథకాల భూసేకరణ విషయమై సంబంధితఎమ్మెల్యేలు మాట్లాడి అవార్డులు పాస్ చేయాలన్నారు. రెవెన్యూ అదనపుకలెక్టర్ సీతారామారావు, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, ఆర్డీఓ అనిల్‌కుమార్, పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతలపథకం ఇంజనీరింగ్ అధికారులు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తహసిల్దార్‌లు హాజరయ్యారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

## చిన్నారులను మింగిన ఇసుక ఫిల్టర్ గుంత..

**- గుంతలో పడి ఇద్దరు మృత్యువాత- హన్వాడ మండలంలో ఘటన**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 11, ప్రభాతవార్త:** ఫిల్టర్ ఇసుక తయారీ కోసం ఏర్పాటు చేసిన గుంతలో పడి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. హన్వా డ మండలం చిన్నదర్పల్లి గ్రామ పరిధిలో ని హనుమాన్ తండాకు చెందిన మూడా వత్ శివ(9), కడావత్ గణేశ్(9)లు మంగళవారం బోనాల పండుగ సందర్భంగా సెలవు కారణంగా ఆడుకునేందుకు వాగులోకి వెళ్లారు. అయితే ఇసుక మాఫియాగాళ్లు తండా శివారులో ఇసుక ఫిల్టర్ కోసం తీసిన గుంతలోకి స్నానం చేద్దామని వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండడంతో చిన్నారులు గుంతలో నుంచి బయటికి రాలేక నీట మునిగారు. పిల్లలు ఎంతకూ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పిల్లల కోసం వెతకగా నీటి కుంట సమీపంలో దుస్తులు కనిపించడంతో గుంతలో దిగి గాలించడంతో ఇద్దరు శవమై తేలారు. పిల్లలను చూసిన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.





చిన్నారుల వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

## స్వరాష్ట్రంలోనే అధికారికంగా బోనాల పండుగ..!

- అమ్మవారి సాక్షిగా మహబూబ్‌నగర్ అభివృద్ధి..
- శిల్పారామంలో అమ్యూజ్‌మెంట్ పార్క్‌కు రూ.24కోట్లు మంజూరు
- ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థకు రూ.6కోట్లు విడుదల
- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 11, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాకే బోనాలు పండుగను అధికారికంగా నిర్వహించుకుంటున్నామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. స్వరాష్ట్రంలోనే అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రవీంద్రగర్ పోచమ్మ అమ్మవారి ఆలయంలో 33వ వార్షికోత్సవం ఉత్సవాలను ప్రభుత్వం అధికార లాంఛనాలతో నిర్వహించగా మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2014నుంచి రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగను అధికారికంగా నిర్వహించగం రాష్ట్రం సాధించిన విజయానికి గుర్తుగా అభివర్ణించారు. అమ్మవారి సాక్షిగా మహబూబ్‌నగర్ దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఒకప్పుడు తాగునీటికి ఇబ్బందులు పడ్డ పాలమూరు పట్టణం నేడు అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. అమ్మవారి శక్తి, ఆశీస్సులతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. తాజాగా శిల్పారామంలో అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటుకు సర్కార్ రూ.24కోట్లు మంజూరు చేసిందని, దీంతోపాటు పట్టణంలో సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటుకు రూ.6కోట్లను సైతం విడుదల చేసిందన్నారు.



బోనాల ఉత్సవాల్లో నృత్యం చేస్తున్న మంత్రి



రవీంద్రనగర్‌లో బోనాల సందడి



**బోనాల ఉత్సవాలకు హాజరైన మంత్రి..**

రవీంద్రనగర్ పోచమ్మ అమ్మవారి ఆలయంలో అధికారికంగా నిర్వహించిన బోనాల పండుగతోపాటు , పాతపాలమూరు, కొత్తగంజి, కోయిల్‌కొండ క్రాస్ రోడ్డు, కిద్వాయిపేట, బండమీదిపల్లి, బీకే రెడ్డి కాలనీలో జరిగిన బోనాల పండుగకు మంత్రి ముఖ్యఅతిదిగా హాజరై పూజలు నిర్వహించారు. బోనాల సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో స్థానిక యువతతో కలిసి మంత్రి నృత్యం చేశారు. రవీంద్రనగర్‌లో బోనాత ఉత్సవాల్లో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు స్థానికులను ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, గొర్రెలకాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతన్న యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేశ్. కౌన్సిలర్లు వేద, గోవిందు, లక్ష్మి, ఆనంద్‌గౌడ్, బీఆర్‌ఎస్‌పార్టీ పట్టణఅధ్యక్షుడు శివరాజు, నాయకులు రాములు, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి గౌడ్, నవకాంత్ పాల్గొన్నారు.

**న్యూమోతినగర్‌లో బోనాల సందడి..** మహబూబ్‌నగర్ పట్టణం బోనాల ఉత్సవంతో సందడిగా మారింది. మంగళవారం పట్టణంలోని న్యూమోతినగర్‌లో పోచమ్మ బోనాలు పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కాలనీ మహిళలంతా బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. అంటువ్యాధులు, రోగాలు దరి చేరకుండా పోచమ్మ తల్లి కాపాడాలంటూ పూజలు చేపట్టారు.

## గౌలీలను బీసీల్లో చేర్చిన ఘనత మాదే..

**- లక్ష్మమ్మ ఆలయ అభివృద్ధికి రూ.45లక్షలు.. - ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 11, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని గౌలిగూడ అంటే తెలంగాణ, ఏపీలో తెలియని వారుండరని కానీ గౌలీ కులస్థులను సమైక్య రాష్ట్రంలో గుర్తింపే లేదని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గౌలీ కులస్థులకు బీసీ జాబితాలో చోటు లేక ఇబ్బందులు పడుతుందే ఈ అంశాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తానే తీసుకెళ్లినట్లు మంత్రి గుర్తుచేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మోనప్ప గుట్ట లక్ష్మమ్మ ఆలయంలో గౌలీ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా మంగళహారతి కార్యక్రమానికి మంత్రి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఎంబీసీ జాబితాలో ఉన్న గౌలీ సమాజానికి కమ్యూనిటీ భవనాన్ని కూడా నిర్మించినట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని లక్ష్మమ్మ ఆలయానికి గతంలో నిధులు అందజేశామని, ప్రస్తుతం షెడ్డు నిర్మాణం కోసం రూ.45లక్షలు మంజూరు చేస్తునట్లు తెలిపారు.

**ట్యాంక్ బండ్, శిల్పారామంపై సమీక్ష..**

మహబూబ్‌నగర్‌లోని శిల్పారామం, ట్యాంక్‌బండ్‌పై అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలపై హైదరాబాద్‌లోని పర్యాటక భవన్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో ట్యాంక్‌బండ్‌లోని ఐలాండ్‌లో అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించడానికి మ్యూజికల్ ఫౌంటేన్ , డైనమిక్ లైటింగ్ సిస్టం, గ్లో గార్డెన్, ఇన్‌ఫ్లామేటర్ వాటర్ స్పోర్ట్స్, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుపై రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కమార్ సల్తానియా, ఎండీ మనోహర్, టూరిజం కన్సల్టెంట్లతో కలిసి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పలు సూచనలు చేశారు. శిల్పారామంలో ఏర్పాటు చేస్తున్న జాయింట్ వీల్, లేజీ రివర్ రైడ్, కొలంబస్, వేవ్‌కూల్, వాటర్‌మ రైడ్స్, చిల్డ్రన్స్ ప్లేయింగ్ పార్క్, అమ్యూజ్‌పార్కులను ఎంతో అద్భుతంగా వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.



మహా మంగళహారతిలో పాల్గొన్న మంత్రి



అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి

## ఉచిత విద్యుత్‌ను రద్దుచేయాలన్నది దుర్మార్గపు ఆలోచన..

**- జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి - దేవరకద్రలో కాంగ్రెస్ దిష్టిబోమ్మ దహనం**

**దేవరకద్ర, జులై 11 ప్రభాతవార్త:** ఉచిత విధ్యుత్‌ను రద్దుచే యాలని రేవంత్‌రెడ్డి చెప్పడం దుర్మార్గపు ఆలోచన అని జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ఉచిత విధ్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు దేవరకద్రలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అధ్వ ర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి ప్రసంగించారు. తెలంగాణ రైతుల ఆర్థిక పురోగభివృద్ధి నచ్చని రేవంత్‌రెడ్డి ఉచిత విధ్యుత్‌ను రద్దు చేయాలని అన డం తగదన్నారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే 8 గంటలు మాత్రమే కరెంట్ ఇస్తామనడం సిగ్గుచేటన్నారు. గతంలో కూడ విధ్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రేస్ పార్టీది అని ఆమె ఆరోపించారు. మరోసారి రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రేస్ పార్టీ బయటపెట్టుకొందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు కొండంత అండగా నిలిచారన్నారు. కాని కాంగ్రేస్ పార్టీ మాత్రం రైతుల పొట్టగొట్టేందుకు చూస్తుందన్నారు. స్వరాష్ట్రంలో పుష్కలంగా సాగునీరు, నాణ్యమైన నిరంతర విధ్యుత్ సరఫరాతో అర్థికంగా ఎదుగుతున్న రైతులను మళ్ళీ చీకట్లోకి నెట్టేసే ప్రయత్నాలను కాంగ్రేస్ చేస్తుందని ఆమె ఆరోపించారు. విధ్యుత్ విషయంలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ అధ్వర్యంలో కాంగ్రేస్ పార్టీ దిష్టిబోమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్, వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్ శివానంద్, నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, దొబ్బలి అంజనేయులు, వెంకటేశ్, సోషల్‌మీడియా కన్వీనర్ భార్గవాచారి, సత్యం, చల్మారెడ్డి, రాధాకృష్ణ, సయ్యద్ జకీ, బైండ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్రలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## అభివృద్ధి పనులలో వేగం పెంచాలి:కలెక్టర్

**వనపర్తి, జూలై11, ప్రభాతవార్త:** జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని ఇంజనీరింగ్ అధికారులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నిర్మాణాల పురోభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. మన ఊరు మన బడి, హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనులు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, వెజ్ నాన్ వెజ్ సమీకృత మార్కెట్ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. మన ఊరు మన బడి పనులపై సమీక్షిస్తు మొదటి విడతలో చేపట్టిన పాఠశాలల నిర్మాణ పనులు, మరమ్మతులు జూలై మాసాంతం వరకు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మన ఊరు మన బడిలో ఉపాధి హామీకి సంబంధించిన పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. హెల్‌నత సబ్ సెంటర్లపై సమీక్షిస్తు సబ్ సెంటర్ల నిర్మాణానికి సరిపడ నిధులు అందుబాటులో ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో ఏర్పాటు చేస్తున్న సబ్ సెంటర్ల నిర్మాణ పనులలో నాణ్యత ఏ మాత్రం తగ్గిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి సబ్ సెంటర్‌కు జియో ట్యాగింగ్ చేయించి నాణ్యత ప్రమాణాల సర్వే చేయిస్తానని ఎక్కడైనా నాణ్యత ప్రమాణాలు పాటించలేదు అని తెలిస్తే చర్యలు ఎదుర్కొవాల్సి ఉంటుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ పక్కా భవనం ఉండాలని, నూతనంగా ఏర్పడిన ప్రతి తాండా పంచాయతీలో గ్రామ పంచాయతీ భవనం ఉండాలన్నారు. ఎక్కడైనా స్థలం సమస్య ఉంటే వాటి వివరాలు ఇవ్వాలని తహసీల్దార్ల ద్వారా స్థలం గుర్తించి అప్పగించడం జరుగుతుందన్నారు. పెబ్బేరు, ఆత్మకూ, అమరచింతలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ సముదాయ భవనాలు త్వరగా పూర్తి చేసి వనపర్తి పట్టణంలో మరో సమీకృత మార్కెట్ సముదాయ భవనానికి ఏర్పాట్లు చేయాలని పబ్లిక్ హెల్త్ కార్య నిర్వాహక ఇంజనీరు విజయభాస్కర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ భాస్కర్, పంచాయతీ రాజ్ ఈఈ మల్లయ్య, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు .



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్..!

**- తెలంగాణ రాష్ట్ర ప్రజానికాన్నీ పాలించే నైతిక అర్హత కోల్పోయిన బీఆర్ఎస్**

**- అవినీతి పాలనను అంతం చేసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధం**

**- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**వనపర్తి, జూలై11, ప్రభాతవార్త:** అవినీతికి కేరాఫ్ అడ్రస్ అయిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజానికాన్నీ పాలించే నైతిక అర్హత కోల్పోయారని, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. అవినీతి పాలనను అంతం చేసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దమయ్యారని ఆయన అన్నారు. వనపర్తిలో జూపల్లి కృష్ణారావు, కూచుకుళ్ల రాజేష్‌కి ఎంపీపీ మేఘారెడ్డి ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీలో చేరే నేపథ్యంలో ఢిల్లీ వెళ్లి మంతనాలు జరిపిన జూపల్లి కృష్ణారావు మొదటిసారిగా కొల్లాపూర్ నియోజకవర్గానికి వెళ్లే క్రమంలో భారీ వాహనాలు, ఊరేగింపుగా బయలుదేరి వెళ్లారు. వనపర్తి మార్కెట్ యార్డు నుండి దాదాపు 250 వాహనాలతో ర్యాలీ నిర్వహిస్తు అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈనెల 20న కొల్లాపూర్‌లో పాలమూరు ప్రజాభేరి సభకు సమయం ఆసన్నమైందని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, రాజేష్, వనపర్తి నియోజకవర్గం నుండి మేఘారెడ్డి, కిచ్చారెడ్డి బృందం , కోడంగల్ మాజీ శాసనసభ్యులు గురునాథ్‌రెడ్డితో పాటు పలువురు కీలకనేతలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని ఆయన పేర్కొన్నారు. పాలమూరు ప్రజాభేరి కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 నియోజకవర్గాల నుండి లక్షలాది మంది కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఉద్యమంలో ఎందరో విద్యార్థులు ప్రాణత్యాగం చేసుకున్నదని, ఎవరికోసమని తెలంగానలో ఉన్న తమ బతుకులు బాగుపడతాయన్న ఉద్దేశ్యంతో ప్రాణత్యాగాలకు ఒడికట్టారని ఆయన పేర్కొన్నారు. తొలి విడత ఉద్యమంలో 370 మంది ప్రాణాలు కోల్పోయారని మలి విడత ఉద్యమంలో 1200 మంది విద్యార్థులు ప్రాణత్యాగాలు చేశారని ఆయన అన్నారు. ప్రజలను ఆశపెట్టి మోసపూరిత పథకాలను ప్రవేశ పెడుతున్నారని ఆయన అన్నారు. రంగులు మార్చి టీఆర్‌ఎస్ నుండి బీఆర్‌ఎస్ గా మార్చుకున్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం ఒక్క క్షణం కూడా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కు లేదని ఆయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రాంతీయతలు ద్రోహం చేస్తే పొలిమేరల దాకా పారద్రోలాలని తెలంగాణ వాడే ద్రోహం చేస్తే వెయ్యి అడుగుల లోతున పూడ్చి పెట్టాలన్న కేసీఆర్ వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్‌ఎస్ పార్టీని తెలంగాణకు ద్రోహం చేసిన ఈ పార్టీని ఎంతో లోతులో పాతి పెట్టాలని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నపునపడు నాయకులకు ఎలాంటి ఆస్తులు లేవని నేడు వేలకోట్ల ఆస్తులు ఏం వ్యాపారం చేసి ఎలా సంపాదించారని ఆయన ప్రశ్నించారు. రాజకీయాల్లోకి రాకముందు నుండి వ్యాపారాలు చేసిన తాము సెంట్ భూమి కొనలేకపోయామని, ఎలాంటి ఆస్తులు లేని నాయకులకు ఏం వ్యాపారాలు చేసి వేల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో నేడు అవినీతి ఏరులై పారుతోందని ఎక్కడ చూసినా అవినీతిమయమేనని ఆయన అన్నారు. అవినీతి పాలనను దూరం చేసేందుకు తెలంగాణరాష్ట్రం యావత్తు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఎప్పుడెప్పుడూ ఎన్నికలు వస్తాయని ఎదురు చూస్తున్నారని, ఎన్నికల సమయంలో ప్రతి నాయకుడికి కర్రు కాల్చి వాత పెడతారని ఆయన పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీన టీపీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలమూరు ప్రజాభేరి కార్యక్రమానికి లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూచుకుళ్ల రాజశేఖర్ రెడ్డి, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి లతో పాటు వనపర్తి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



మాజీ మంత్రి జూపల్లి, కూచుకుళ్ల రాజేష్ రెడ్డి లకు స్వాగతం పలుకుతున్న ఎంపీపీ మేఘారెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి, మాజీ మంత్రి జూపల్లి, కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

## సాయంపొందిన సర్కారును మరువొద్దు..

**- ఆదుకున్న ప్రభుత్వానికి అండగా నిలవాలి:ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**- 19మందికి రూ.12లక్షల విలువచేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 11, ప్రభాతవార్త:** సాయం అందించిన ప్రభుత్వాన్ని మరువొద్దని, ఆదుకున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గానికి చెందిన 19 మందికి రూ.12లక్షల విలువ చేసే చెక్కులను బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గతంలో మండలానికి ఒక్కరికి కూడా సీఎంఆర్‌ఎఫ్ చెక్క అందించే వారు కాదని, కేవలం ఎమ్మెల్యే బంధువులకు, పలుకుబడి ఉన్నవారికే సాయం అందేదని గుర్తు చేశారు. నేడు వేలాది మందికి రూ.లక్షల విలువ చేసే చెక్కులు అందజేస్తూ పేదల ఆరోగ్యానికి సర్కార్ భరోసానిస్తున్నదన్నారు. నిరుపేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి వరంలాంటిదని పేర్కొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**మున్సిపల్ కార్మికుల కుటుంబాలకు పరామర్శ..**

మిడ్జిల్ మండలంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జడ్చర్లకు చెందిన మున్సిపల్ కార్మికులు నాగార్జున, చెన్నయ్య మృతిచెందారు. ఈమేరకు మంగళవారం జడ్చర్లలోని ఇరువురు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. చిన్న వయస్సులో ఇలా జరగడం చాలా బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసానిచ్చారు.

## రూ.2లక్షలతో నా కొడుకును చదివించుకుంటా..

**- బీఆర్ఎస్ ప్రమాద బీమా చెక్కు పొందిన కార్యకర్త నర్సింహులు భార్య చిట్టెమ్మ**

**- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిసార్‌కు కృతజ్ఞతలు..**



రూ.2లక్షల బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కు పొందిన చిట్టెమ్మ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 11, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన రూ. రెండు లక్షల పార్టీ బీమా చెక్కుతో తన కొడుకును చదివించుకుంటానని గొల్లపల్లికి చెందిన కార్యకర్త నర్సింహులు భార్య చిట్టెమ్మ అన్నారు. గొల్లపల్లికి చెందిన నర్సింహులు గత డిసెంబర్‌లో రోడ్డుప్రమాదంలో మృతి చెందారు. అతను బీఆర్ఎస్ సభ్యత్వం పొంది ఉండడంతోపాటు పార్టీ ఇన్సురెన్స్ కూడా నమోదుచేసి ఉండడంతో రూ. రెండు లక్షల ప్రమాద బీమా డబ్బులు మంజూరు అయ్యాయి. ఈమేరకు మంగళవారం జడ్చర్ల మండలకేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నర్సింహులు భార్య చిట్టెమ్మకు రూ.2లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. రెండు లక్షలు అందజేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ప్రత్యేకంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## క్లాస్మెట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం...

**కల్వకుర్తి, జూలై 11 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి మొదటి ర్యాంక్ సాధించిన 12 మంది విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకం మరియు సన్మాన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సన్మాన కార్యక్రమానికి ఎంఈఓ బాసునాయక్, ఎఎంఓ మరియు, డీఎస్ఓలు మాట్లాడుతూ ప్రతిభావంతులకు క్లాస్‌మెంట్ క్లబ్ సభ్యులు నగదు అందజేయడం, అభినందన సభ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్లాస్‌మెట్ క్లబ్ వ్యవస్థాపకులు వాస రాఘవేందర్ మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం అవసరం ఉన్న వారికి వీలైనంత ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేసినట్లు తెలిపారు. అనంతరం కల్వకుర్తి అధ్యక్షులు బాదం రాఘవేందర్ మాట్లాడుతూ రాబోయే విద్య సంవత్సరం మరిన్ని సేవా కార్యక్రమాలు పేద విద్యార్థుల కోసం చేపడుతామన్నారు. అభినందన కార్యక్రమానికి సహకరించిన దాతలు బి.నాసరయ్య, కూన రాము జ్యోతి, దర్శి రాజయ్య, గుబ్బ పరమేశ్వర్, లక్ష్మి నరసింహరావు, బాదం రాఘవేందర్‌లను క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు రాజేందర్, రాధిక, శోభారాణి, రాజ్యలత, వెంకటరమణ తదితరులు ఉన్నారు.



## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం..

**వెల్దండ, జూలై 11 ప్రభాతవార్త:**మండల పరిధిలో గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అంజయ్య అధ్యక్షతన క్లాస్‌మెట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్‌తో కలిసి పెద్దాపూర్ పాఠశాల విద్యార్థులు అంజలి, వైష్ణవి, జెడ్పీహెచ్ఎస్ వెల్దండ విద్యార్థులు జయంతి, రాము, బొల్లంపల్లి విద్యార్థి లావణ్యలకు ప్రతిభ మోడల్‌తో పాటు నగదు పురస్కారాలను అందించారు. విద్యార్థులు కష్ట పడి చదివి తల్లిదండ్రులకు, గురువుల తో పాటు సమాజానికి మంచి పేరు తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి నర్సింహ్మ, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, జైపాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, క్లాస్‌మెట్ క్లబ్ మండల అధ్యక్షులు పూరి రమేష్, జిల్లా ప్రతినిధి శోభన్‌బాబు, శ్రీనాథ్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**వెల్దండ, జూలై 11 ప్రభాతవార్త:**ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహ విద్యార్థులకు మంగళవారం వార్డెన్ చిలుకమ్మతో కలిసి సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి నోట్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీ ఆర్ విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి విద్యను అన్ని వర్గాలకు చేరువ చేశారని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను అంది పుచ్చుకోవాలని, తల్లిదండ్రులతో పాటు గ్రామానికి మంచి పేరు తీసుకొని వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సంజీవ కుమార్‌యాదవ్, జర్పుల చిన్న జంగయ్యయాదవ్, కాదూరాం, క్యాసారపు వెంకటయ్య, మల్లయ్య, వెంకటేష్, తానేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



## లింగ వివక్ష వద్దు... నియంత్రణే ముద్దు...

**వెల్దండ, జూలై 11 ప్రభాతవార్త:**ప్రజలు పెరిగినట్లు భూమి పెరగదని సత్యం తెలిసినప్పటికి జనాభా పెరుగుదలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఒకప్పుడు పల్లెలు, పట్నాలు ఖాళీగా ఉండేవి. ఇప్పుడు స్థలాలు గుర్తు పట్టలేనంతగా జనాభా నిండిపోయిందని, జనాభా పెరుగుదలను నియంత్రించేందుకు కుటుంబ నియంత్రణ ఉండి ఇద్దరు పిల్లల వరకే సంతనాన్ని హద్దుగా గుర్తిస్తే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటారని వైద్యురాలు స్వరూప అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భగా వెల్దండ మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గడప గడపకు మోడీ సంక్షేమ ఫలాలు..

**వెల్దండ, జూలై 11 ప్రభాతవార్త:**గడప గడపకు మోడీ సంక్షేమఫలాలు అందుతున్నాయని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి, ఎంజీతండాలో మంగళవారం మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గ్రామాలను సందర్శించి మోడీ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం అత్యంత శక్తివంతంగా ఎదిగిందని, ప్రపంచ దేశ ప్రధానులు సైతం మోడీపాలనను హర్షిస్తున్నారన్నారు. దువ్వాసి రామస్వామి, అందోజు శ్రీనివాసాచారి, కుభ్యనాయక్, సీతరాంనాయక్, రవినాయక్, జంగయ్య, స్థానిక నాయకులు ఉన్నారు.



## బీసీలకు 60శాతం సీట్లు కేటాయించాలి..

**కల్వకుర్తి, జూలై 11 ప్రభాతవార్త:**రాబోవు శాసన సభ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు 60 సీట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ శాఖ సంఘం ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌గౌడ్ డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని రోడ్ల భవనాల శాఖ అతిథి గృహంలో ఈ నెల 15న హైదరాబాద్ కేబీఆర్ పార్క్‌లో నిర్వహించే బీసీ ప్లీనరిని విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ స్థానాల్లో ఒక్కరే బీసీ ఎమ్మెల్యే ఉన్నారని, రాబోవు ఎన్నికల్లో 4కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ పరిధిలో ముగ్గురు మాత్రమే ఉన్నారని, ఆ సంఖ్యను పెంచాలన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 శాసనసభ స్థానాలు బీసీలకు ఇవ్వకుంటే వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీసీని ముఖ్యమంత్రిని చేసే పార్టీకే బీసీలు మద్దతు ఇస్తారని చెప్పారు. బీసీ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రమేష్‌చారి, సంజీవ్, బాలయ్య, రాజు, భానుచందర్, భగవంత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



# సంప్రదాయానికి ప్రతీక బోనాల పండగ..!

**తెలంగాణలో అతిపెద్ద పండుగలలో ఒకటైన బోనాల పండగ**

**దేవరకద్ర, జూలై 11 ప్రభాతవార్త :** మన సంస్కృతి సంప్రదాయానికి బోనాల పండుగ ప్రతీక. మన ఆచారాలకు పండుగలు కేంద్ర బిందువు. ఈ పండుగలతో పాటు ఉత్సవాలు, జాతరలు దైనందిన జీవితంలో ఎదురయ్యే కష్టం, నష్టాలను మరిపించి కొత్త ఉత్సాహాన్ని కలిగిస్తాయి. తెలంగాణ ప్రాంతంలో భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించే గ్రామ దేవతలు పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, ముత్యాలమ్మ తదితర బోనాలు కూడా అలాంటి తేజస్సును తెచ్చిపెట్టేవే. ఆషాడ మాసంలో అమ్మవారు తన పుట్టింటికి వస్తుందని భక్తుల నమ్మకం. అందుకే ఆ సమయంలో దేవుని దర్శించుకుని తమ సొంత కూతురిగానే భావిస్తూ భక్తి శ్రద్ధలతో బోనాలను నైవేద్యంగా సమర్పిస్తారు. ఇలా ఆహారం అర్పించడానికి ఊరడి అని అంటారు. ఈ ఊరడే తర్వాత కాలంలో బోనంగా మారింది. బోనంఅంటే భోజనం అని మనందరికి తెలిసిందే. కొత్తకుండలో అన్నం వండి మహిళలంతా ప్రదర్శనగా వెళ్లి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పిస్తారు. మట్టి పాత్రలో అన్నంతో పాటు పాలు, పెరుగు, బెల్లం మొదలైన పదార్థాలతో బోనం సిద్ధమవుతుంది. బోనం పాత్రపై వేపరెమ్మలు, పసుపు, కుంకుమలు అలంకరించి దీపం వెలిగించి తలపు పెట్టుకుని ఊరేగింపుగా బయలుదేరతారు. లయబద్ధంగా డప్పులు మోగుతుండగా ఆ బోనంతో గుడికి చేరతారు. ఈ సందర్భంగా బోనాల వేడుకను పురస్కరించుకుని ఆయా గ్రామ దేవతల ఆలయాలను కళకళలాడేలా అలంకరిస్తారు. గంభీరంగా, బలశాలిగా ఉన్న వ్యక్తి అమ్మవారి సోదరుడు పోతురాజు పాత్రను పోషిస్తాడు. అతడు ఒంటికి పసుపు, కుంకుమలు పూసుకుని నడుముకు వేపరెమ్మలు చుట్టుకుని కాలికి గజ్జలు కట్టి డప్పుల శబ్దానికి అనుగుణంగా నృత్యం చేస్తాడు. పోతురాజుకు పూనకం వచ్చి ఆగ్రహోదగ్రుడౌతాడు. పోతురాజును పూజా కార్యక్రమాల ఆరంభకుడిగా, భక్త సమూహానికి రక్షకుడిగా భావిస్తారు. అతడు తనకు తాను కొరడాతో బాదుకుంటూ సమూహం ముందు నడుస్తూ పూనకం వచ్చిన భక్తురాలను ఆలయానికి తీసుకెళ్తాడు.



దేవరకద్రలో బోనాల ఊరేగింపు (ఫైల్)

**ప్రేమానురాగాల వెల్లువ..**

ఆషాడమాసం వర్షాలు పడే కాలం. అందువల్ల జలుబు, జ్వరం లాంటి అనారోగ్యాలు, కొన్ని అంటువ్యాధులు విజృంభించేందుకు అవకాశం ఉంది. వీటిని ఎదుర్కొనేందుకు క్రిములను నశింపజేసే పసుపు వేపాకు వంటి ప్రకృతి వనరులను ఉపయోగిస్తూ పండగ చేసుకోవడం ఆనవాయితీ. పసుపును ముఖం, కాళ్లు, చేతులు మీద రాసుకోవడం వల్ల సూక్ష్మక్రిముల నుంచి రక్షణ లభిస్తుంది. అమ్మవారి పండగలలోని ముఖ్య ఘట్టం బోనాల ఊరేగింపు. ఏదేమైనా ఈ బోనాల పండగ సంప్రదాయానికి ప్రతిబింబంగా నిలుస్తుంది. ప్రేమానురాగాలకు అద్దం పడుతుంది.

# అలీనవాజ్ జంగ్ బహదూర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి..

**- కళాశాల డీన్ డాక్టర్ కే.సుధాకర్ - స్విట్స్‌లో ఘనంగా తెలంగాణ ఇంజనీర్స్‌డే వేడుకలు**

**దేవరకద్ర, జూలై 11 ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ విద్యార్థులు అలీనవాజ్ జంగ్ బహదూర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని స్విట్స్ ఇంజనీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ కే.సుధాకర్ అన్నారు. దేవరకద్ర మండలం చౌదర్‌పల్లి స్విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం అలీనవాజ్ జంగ్ బహదూర్ 146వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ఇంజనీర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అలీనవాజ్ జంగ్ బహదూర్ చిత్రపటానికి పూలమాలలువేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల డీన్ డాక్టర్ కే.సుధాకర్ ప్రసంగించారు. ఇంజనీర్‌లు నిస్వార్థంగా దేశాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. దానిని వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించి చదువుకొన్న కళాశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చిపెట్టాలన్నారు. లక్ష్యంతో ముందుకు వెళ్తే తప్పక విజయం సాదిస్తారన్నారు. అలాగే కళాశాల ప్రిన్స్‌పాల్ పి.సుధాకర్ ప్రసంగిస్తూ ఇంజనీర్స్ యొక్క పాత్ర సమాజంలో ఎంతో ముఖ్యమన్నారు. ఇంజనీర్స్ ఏ పని చేసిన అది చాలా నాణ్యవంతంగా ఉంటుందన్నారు. అలాగే అది ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. అలీనవాజ్ జంగ్ బహదూర్‌జీవితం విద్యార్థులకు ఒక మార్గదర్శకమన్నారు. సివిల్‌సీ విభాగపు అధిపతి కే.శ్రవణ్‌కుమార్ ప్రసంగిస్తూ టెక్నాలజి దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. కావున దానికి అనుగుణంగా కూడ విద్యార్థులు మసలుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థులు నూతన విషయాలు తెలుసుకోవాన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి, కార్యదర్శి బాలీశ్వర్, వైస్ ప్రిన్స్‌పాల్ తేజవర్ధన్, ఆయా విభాగాల అధిపతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




స్విట్స్‌లో ప్రసంగిస్తున్న డీన్ డాక్టర్ కే.సుధాకర్



అలీనవాజ్ జంగ్ బహదూర్‌కు పూలమాల వేస్తున్న కళాశాల యాజమాన్యం

# ముస్లీం మైనార్టీలు అన్ని రంగాల్లో ముందుండాలి..

**- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి వెల్లడి**



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**అమరచింత, జూలై11, ప్రభాతవార్త:**కులవృత్తి లేక అన్నిరంగాల్లో వెనుకబడుతున్న ముస్లీంలు విద్యా, ఉద్యోగ, ఉపాధిరంగాల్లో ముందుండాలని రాష్ట్ర ప్రభుత్వం ముస్లీం మైనార్టీల అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అమరచింత మున్సిపాలిటీలోని ముస్లీం, మైనార్టీలకు ఎమ్మెల్యే మంజూరు చేసిన 5 లక్షల రూపాయల సీడీసీ నిధులచే నూతనంగా నిర్మించిన షాప్‌లను ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మించనున్న దుకాణ సముదాయానికి ఎమ్మెల్యే చిట్టెం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా మసీదులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు తమ పిల్లలను బడికి పంపించి విద్యాబుద్ధులు నేర్పి భవిష్యత్ తరాలకు ఆ పిల్లలే ఆదర్శంగా నిలుస్తారని ఆయన అన్నారు. ముస్లీం, మైనార్టీల కోసం ప్రభుత్వం ఇప్పటికే షాదీ ముబారక్ ముస్లీం విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలతో పాటు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన గుర్తు చేశారు. అమరచింత ముస్లీం మైనార్టీలు కలిసికట్టుగా ప్రధాన రహదారిపై ఉన్న స్థలంలో దుకాణ సముదాయం నిర్మించుకోవడానికి ముందుకు రావడం సంతోషకరమైన విషయం అని అన్నారు. ప్రజాప్రతినిధులు, ముస్లీం సోదరులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎ రాజు, తహసీల్దార్ చాంద్‌పాషా, కమిషనర్ మహమ్మద్ ఖాజా, జడ్పీటీసీ మార్క సరోజ వెంకటయ్య, వైసీపీ బాల్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, రమేష్ ముదిరాజ్, టౌన్ అధ్యక్షులు నర్సింహులు గౌడ్, కౌన్సిలర్లు రాజ్ కుమార్, సింధు, షానవాజ్ ఖాన్, రఫీ, ముస్లీం కమిటీ అధ్యక్షులు అయూబ్‌ఖాన్, నిస్సార్ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## యువ జాగృతి ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ..

**- విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ సహకారం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 11, ప్రభాతవార్త:** యువ జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా స్వేచ్ఛ సహకారంతో జడ్చర్ల పరిధిలోని కావేరమ్మపేట మండల పరిషత్ తెలుగుమీడియం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. మంగళవారం దాదాపు 150మంది విద్యార్థులకు రూ.20వేల విలువ చేసే నోట్ బుక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ చైర్మన్ వాసుదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ప్రతిభను వెలికితీసేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలోని 16 ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను దత్తత తీసుకునొ వారికి ఉచిత నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈసందర్భంగా యువ జాగృతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ చాలా మంది పేదలకు తమ పిల్లల చదువుకోసం చేసే ఖర్చు చాలా భారంగా మారిందని, కావునా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారికి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యనందించాలనే ధృడ సంకల్పంతో విద్యా ఫౌండేషన్ వారితో కలిసి పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శారద, వార్డు మెంబర్ కుమ్మరి రాజు, పూర్ణచందర్‌రావు, జోసఫ్‌రెడ్డి, బాలకృష్ణ, నరేష్ పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

## గుర్తు తెలియని జంతువు దాడిలో లేగ దూడి మృతి

**వెల్దండ జూలై 11 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన కడారి పెద్దయ్యకు చెందిన గేదే దూడను ఆదివారం అర్ధ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశాయి. రోజు మాదిరిగా తన వ్యవసాయ పొలంలో తనకున్న గేదేలను ఉంచి సోమవారం పాల కోసం వ్యవసాయ పొలానికి వెళ్లాడు. కట్టేసి ఉంచిన 1 సంవత్సరం గల గేదే దూడ మృతి చెందినది. ప్రభుత్వ పరంగా నష్ట పరిహారం అందించి ఆదుకోవాలన్నారు.

## బాధితులకు ఎల్ఓసీ చెక్కులు అందజేత...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 11 ప్రభాతవార్త:**మండల పరిధిలోని చందుబట్ల గ్రామానికి చెందిన రాములమ్మ బోన్ క్యాన్సర్ వ్యాధితో, మంతటి గ్రామానికి చెందిన పాదాల హుస్సేన్ కిడ్ని వ్యాధితో బాధపడుతూ గత కొన్ని రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు. బాధితులు మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని సంప్రదించగా స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల నుంచి రాములమ్మకు రూ.2లక్షల ఎల్ఓసీ, పాదాల హుస్సేన్‌కు రూ.2.50 లక్షల చొప్పున ఎల్ఓసీ చెక్కులను అందించారు. బాధితులకు చెక్కులు అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



## పంచాయతీ కార్మికులు అంబేద్కర్‌కు వినతి...



**వెల్దండ, జూలై 11 ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధి సమ్మె 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు అంబేద్కర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మురళీధర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, జీవో నెం.60 ప్రకారం జీతాలు అందించాలన్నారు. మృతి చెందిన కార్మికుడికి రూ.10 లక్షల నష్ట పరిహారం, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి పంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాదయ్య, ఉపాధ్యక్షులు విమల్, మహిపాల్, రమేష్, నరేష్, లక్ష్మినారి, రుక్కయ్య, బాల్ లక్ష్మయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

# నేరాల నిర్మూలనకై, శాంతి భద్రతల పరిరక్షణ కొరకే సీసీ కెమెరాల ఏర్పాటు..





మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు**

**- వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి : జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి**

**పెద్దమందడి, జూలై11, ప్రభాతవార్త:** నేరాల నిర్మూలనకై, శాంతి భద్రతల పరిరక్షణ కొరకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నేరాల నిర్మూలనకు సీసీ కెమెరాలు ఎంతో సహకరిస్తాయని, ఎవరైనా కొత్త వ్యక్తులు, నేరస్తులను గుర్తించడం కోసం తోడ్పడతాయని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి అన్నారు. మండల పరిధిలోని జంగమాయపల్లి(13 సీసీ కెమెరాలు), బలిజపల్లి(12 సీసీ కెమెరాలు) గ్రామాల ప్రజలు మంగళవారం నేను సైతం కార్యక్రమంలో భాగంగా తమ స్వంత నిధులతో తమ తమ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరూ కలిగి ఉండాలని అన్నారు. వాహనాలకు సంబంధించిన ధృవపత్రాలు, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని ఆమె సూచించారు. ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు కాల్ చేసి తెలియజేయాలని ఆమె తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయంతి, జంగమాయపల్లి సర్పంచ్ సతీష్, ఎంపీటీసీ వీరమ్మ, ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, నాగేష్, బలిజపల్లి, జంగమాయపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి: మాజీ మంత్రి

**పెద్దమందడి, జూలై11,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం పెద్దమందడి మండల పరిధిలోని జగత్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు ముంత తిరుపతి యాదవ్, గౌని కాడి రమేష్,ముంత బాలయ్య, ముంత రాములు, మద్దిగట్ల యాదగిరితో పాటు యువకులు చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ... గత తొమ్మిది ఏళ్లలో రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం ప్రజల సొమ్మంతా దోచుకుని రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో కేసీఆర్ అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలంటే ప్రజలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, సీనియర్ నాయకులు సత్యారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, నాయకులు రాములు యాదవ్, చవ్వ కొండన్న, బీచుపల్లి యాదవ్, చవ్వ వెంకటస్వామి, శేషు, చంద్రయ్య, ప్రవీణ్ సాగర్, యాదగిరి సాగర్, నరేష్, చందు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం..

**- ప్రజాహిత పాదయాత్రలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజాహిత పాదయాత్ర మంగళవారం మూడో రోజు నవాబుపేట మండలంలో రుద్రారం, యన్మన్‌గండ్ల,రుక్కంపల్లి మీదుగా సాగింది. ఈ సందర్భంగా అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500కే సిలిండర్, రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులను, రైతులను, యువతను మోసం చేసిందన్నారు. తెలంగాణ వచ్చాక ఏ ఒక్క వర్గం అభివృద్ధి చెందలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే పోలెపల్లి ఎస్సీ షెడ్‌లో జడ్చర్ల నియోజకవర్గ నిరుద్యోగ యువతకు 30శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్రకు దారిపొడవునా ఆయనకుఘన స్వాగతం పలికారు.



## యాదవుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

**అమరచింత,జూలై11,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు యాదవుల అభివృద్ధి కోసం రాష్ట్రంలో గొర్రెలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం అని యాదవుల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం అమరచింత మున్సిపాలిటీ కేంనరదంలోని యాదవుల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో యాదవులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలనే లక్ష్యంతో యాదవులకు గొర్రెలు పంపిణీ చేయడంతో ఆర్థికంగా ఎదగడం సంతోషమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం యాదవులు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు జి.రాములు, కార్యదర్శి రాజు, తిరుమలేష్, జింక రవి, విష్ణు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**పెబ్బేరు,జూలై11,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో స్థానిక ఎంఈవో జయ రాములు చేతుల మీదుగా పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో జయరాములు మాట్లాడుతూ... ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయపరంగా రావాల్సిన పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి సీపీఎస్ బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. అదే విధంగా ఈనెల 16వ తేదీన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర జోగులాంబ దేవాలయం గద్వాల జిల్లా నుండి ప్రారంభమై వనపర్తి జిల్లా మీదుగా కొనసాగుతుందని, ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ఈయు మండల అధ్యక్షుడు దొడ్ల దయానంద్, ప్రధాన కార్యదర్శి చిన్న స్వామి, శ్రీరంగాపురం మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యాయులు చిన్న రాములు, శివశంకర్ యాదవ్, రాజు, విష్ణు వర్ధన్ నాయుడు, శ్రీనివాస్ గౌడ్, తిమ్మప్ప, దామోదర్, శ్రీనివాసులు, మల్లికార్జున్, నరసింహ, షణ్ముఖ, శ్రీనివాస్ , నారాయణ, రమేష్, మురళి , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్పీచైర్మన్

**గద్వాల ప్రతినిధి, జులై 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అనంతపురం గ్రామానికి చెందిన ఇంతియాజ్ కుమార్తె అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరివెంట జావెద్, సమీర్,యూనస్, నసీర్, కురువ రాముడు, రాజు, ఇమ్మాను యేల్, ధరూర్ రవి, గార్లపాడు మల్లేష్, జాఫర్, సామి, రఘు ఉన్నారు.



## నేడు విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయండి

**- ఎస్ఎఫ్ఐ,పీడీఎస్‌యు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నేతలు**

**వనపర్తి టౌన్,జూలై11,ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతు నేడు జరగబబోయే రాష్ట్ర వ్యాప్త పాఠశాలల, కళాశాలల బంద్ జయప్రదం చేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. ఆది, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుల వంశీ మాట్లాడుతూ.... ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యా సంవత్సరం ప్రారంభమైన విద్యారంగం పట్ల నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీససుకోవడం లేదని మన ఊరు మన బడి మన బస్తీ తూతూ మంత్రంగానే పనులు జరుగుతునానయని పూర్తిగా ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసుస్తందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు యుగంధర్, కుమార్, చరణ్, మహేష్, ఈశ్వర్, శివ, హైమావతి,సుజాత, అర్చన, రాఘవేంద్ర, కార్తిక్, జయంత్, కార్తిక్, మధు, విజయ్, వెంకటేష్, భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.




## జనాభాను నియంత్రించకపోతే అనర్థాలే:అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 11 ప్రభాతవార్త:** జనాభాను నియంత్రించకపోతే అన్ని అనర్థాలే జరుగుతాయని అదనపు కలెక్టర్ ఎస్. మోతిలాల్ అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రోగ్రాం అధికారులు, వైద్య సిబ్బంది, ఆశలు పాల్గొని ర్యాలీని పాఠశాల నుంచి అంబేద్కర్ చౌక్ మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సభలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనాభా పెరగడం వల్ల ఆహారం, ఆవాసం, ఆరోగ్యం, విద్య, ఉపాధి తదితర ప్రజా అవసరాల కొరతకు గురవుతున్నాయన్నారు. జనాభా పెరుగుదలకు ప్రధాన కారణాలు నిరక్షరాస్యత, బాల్య వివాహాలు, పెళ్లి జరిగిన వెంటనే పిల్లలు కనడం, కాన్పుకు కాన్పుకు మధ్య దూరం లేకపోవడం, మగ పిల్లవాడి కోసం ఎదురుచూడటం,కుల మతవిశ్వాసాల కారణంగా జనాభా పెరుగుదల జరుగుతున్నదని, నియంత్రణ కొరకు ఆరోగ్య సిబ్బంది, ప్రజలందరు సహకరించాలన్నారు. జనాభా నియంత్రణలో కృషి చేసినటువంటి ప్రతిభ కనబరిచిన సిబ్బందికి అవార్డులను మోతిలాల్ చేతుల మీదుగా డాక్టర్ సుప్రియ గైనకాలజిస్ట్, ఆశలు నాగరత్నమ్మ, యశోద, బిబిలకు సర్టిఫికెట్లు, మెమోంటోలను అందజేశారు. ప్రతి కనబరిచిన డాక్టర్ వెంకట్‌దాసు, డిప్యూటీ డీఎంహెచ్ఓ కృష్ణమోహన్, ప్రోగ్రాం అధికారికి మెమెంటోలను అందించారు. కార్యక్రమంలో డాక్టర్లు వెంకట్‌దాస్, రవికుమార్, కృష్ణమోహన్, ప్రోగ్రాం అధికారులు నరసింహ, శివకుమార్, రేనయ్య, బంగారయ్య, విజయ్‌కుమార్, ప్రమీళ, ప్రవళిక, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ఆశలకు సర్టిఫికెట్లు, మెమోంటోలు అందజేస్తున్న అడిషనల్ కలెక్టర్

## ప్రపంచ జనాభా నిమిషం నిమిషానికి పెరుగుతుంది



ర్యాలీ ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఆశా కార్యకర్తలు

**వనపర్తి వైద్య విభాగం,జూలై11,ప్రభాతవార్త:** ప్రపంచంలో జనాభా నిమిషం నిమిషానికి పెరుగుతుందని జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందితో ఏరానపటు చేసిన భారీ ర్యాలీని జడ్పీ చైర్మన్ జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీట వేసి తల్లి గర్భం దాల్చిన నాటి నుండి శిశువు పుట్టి పెద్దయ్యే వరకు ప్రభుత్వం ఆరోగ్యపరంగా తల్లి బిడ్డకు వైద్య సంరక్షణ కల్పిస్తుందన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు ఆరోగ్యంగా పుడతారని తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఒకరు ఇద్దరు కంటే ఎక్కువ సంతానం ఉండడం వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడతాయని అందుకే జనాభా నియంత్రణ ఎంతో అవసరం అని తెలియజేశారు. జనాభా పెరుగుదల వల్ల ఎలాంటి ప్రభావాలు ఉంటాయనే దానిపై మాట్లాడుతూ... 2021 నాటికి 788 కోట్లు ఉన్న ప్రపంచ జనాభా 2023 నాటికి 800 కోట్లు దాటిందని అంచనా వేశారు. ఈ జనాభాలో అత్యధిక జనాభా కలిగిన దేశాలలో భారత్ , చైనా మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయని అన్నారు. భారత్ ఇటీవలే చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించి, మొదటిస్థానంలో రాగా చైనా రెండవ స్థానంలో నిలిచిందన్నారు. జనాభా పెరుగుదల నియంత్రించడానికి బాల్య వివాహాలు చేయరాదని, ఆడ, మగ అనే లింగ వివక్ష ఉండరాదని తెలిపారు. మగవారికి వ్యాసెక్టమీ ఆపరేషన్, ఆడవారికి ట్యూబెక్టమీ, డీపీఎల్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ పాటించి జనాభా నియంత్రణకు సహకరించాలన్నారు. తాత్కాలిక పద్ధతులను బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించడం, అంతర ఇంజక్షన్ , నిరోధ్, వోరల్ పిల్స్ మొదలైనవి వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిశంకర్, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ ఇస్మాయిల్ , చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్స్ మధు, బాలస్వామి, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, సాయిరెడ్డి, అశోక్, చంద్రయ్య, కృష్ణ, మహేష్, నాగమణి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ కోటపై కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం ..!

**- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**- కొత్త పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేద్దాం**

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావు**



మాట్లాడుతున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు



మాట్లాడుతున్న రంగినేని అభిలాష్ రావు

**చిన్నంబావి,జూలై11,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వనపర్తి నుండి భారీ ర్యాలీగా వచ్చిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావును వారి ఇంటి దగ్గర కలిశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తద్యం అని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కొల్లాపూర్‌లో 20వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు ప్రియాంక గాంధీ హాజరు కానున్నారని ఈ సభను మూడు లక్షల మందితో విజయవంతం చేయాలని అన్నారు. ఈ సభతో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి అభిలాష్ రావు మాట్లాడుతూ... కొత్త పాత అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు పార్టీ లైన్‌లోనే పని చేసేనతనే విజయం సాధ్యమవుతుందన్నారు. పార్టీలో సీనియర్లను గౌరవించాల్సిన అవసరం ఉందని, జూనియర్లను కూడా తక్కువ చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రరెడ్డి, కృష్ణ ప్రసాద్ యాదవ్, బీచుపల్లి యాదవ్, రంజిత్‌కుమార్, తేజరెడ్డి, రాజ్‌కుమార్, సతీష్ , శివకాశీ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీనుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు..



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సతీమణి



బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

**గద్వాల ప్రతినిధి, జులై 11 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గట్టు మండల పరిధిలోని బోయలగూడెం గ్రామంలో బిజెపి పార్టీకి చెందిన నాయకులు ఆ పార్టీ వీడి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని బోయలగూడెం చెందిన బిజెపి పార్టీ నాయకులు ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాకేత్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. చేరిన వారిలో ప్రధానంగా బిజెపి పార్టీ నాయకులు వీరేష్, మద్దిలేటి, రాముడు, భీమరాయుడు, తెలుగు రంగస్వామి, వీరితో పాటు మరో 35 మంది గులాబీ పార్టీలో చేరారు. బిజెపి పార్టీకి చెందిన నాయకులు బిజెపి పార్టీని వీడి బిఆర్ఎస్‌లో తెలుగు చిన రంగన్న, తెలుగు వీరేష్, తెలుగు చిన్న వీరన్న, పెద్ద బీమారాయుడు, తెలుగు రామాంజనేయులు, తెలుగు నర్సింలు, తెలుగు ప్రాణేష్, తెలుగు శంకర్, లక్ష్మన్న, శాల్గురుడు, బంగారు ఈరన్న, నాగరాజు, కొండవీటి రాజు, భీమేష్, చిన్న మీరెల్లి, తెలుగు పెద్ద రంగన్న, తెలుగు టైలర్ ఈరన్న, తెలుగు తిమ్మయ్య, తెలుగు తిరుమలేష్, తెలుగు భీమేష్, తెలుగు చిన్న తిమ్మయ్య, తెలుగు రామకృష్ణ, తెలుగు నాగరాజు, తెలుగు చిన్న నరసింహులు, తెలుగు పెద్ద నరసింహులు, శాంతయ్య, తెలుగు శార్బాన్న, గిరి, బస్వరాజు, తెలుగు వీరేష్‌లకు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే సతీమణి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామాంజనేయులు, వీరేష్‌గౌడ్, కురుమన్న, ధరూర్ మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి జాంపల్లి భరతసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహా ఆదిగా జాంబవ మహరాజ్ జయంతి వేడుకలు

**లింగాల, జులై 11 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం మహాఆదిగా జాంబవ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంబుద్వీప గణరాజ్యంలో కులం, మత, రహిత గణరాజ్య తాత్వికుడు సాంస్కృతిక సిద్ధాంతకర్త మొదటి భూపాలుడు దేవదేవుడు ఆదిదేవుడు మహాఆదిగా జాంబవ మహరాజ్ అని పేర్కన్నారు. కార్యక్రమంలో కవిరామ్ మహరాజ్, భగవంతు మహరాజ్, సుక్క శివకృష్ణ మహరాజ్, గుర్రాల బొజ్జన్న మహరాజ్, వాడల రాములు మహరాజ్, మన్యం రాములు మహరాజ్, జి. మశన్న మహరాజ్, చింతకింది అశోక్ మహరాజ్ మన్యం ప్రేమ్ మహరాజ్ పాల్గొన్నారు.



లింగాలలో ఘనంగా జాంబవ మహరాజ్ జయంతి వేడుకలు

### జూపల్లి కృష్ణారావుకు ఘన స్వాగతం

**వీపనగండ్ల,జూలై11,ప్రభాతవార్త:** మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాద్ నుండి భారీ ర్యాలీగా మంగళవారం వీపనగండ్ల మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వీపనగండ్ల సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి, బస్వరాజు గౌడ్, బాలపీరు, గోపి జూపల్లి కృష్ణారావుకు శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు.



### రైతుభీమా దరఖాస్తు చేసుకోండి : ఎంపీటీసీ

**వీపనగండ్ల,జూలై11,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు సంక్షేమ పథకాలలో రైతుభీమా అని ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి అన్నారు. రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 5వ తేదీ ఆఖరి తేది అని, రైతులు ఎవరైనా రైతు భీమాకు దరఖాస్తు చేసుకోకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవచ్చని వారన్నారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్‌రెడ్డి రైతులకు ఎంతో మేలు చేస్తున్నారని, వారు రైతులకు ఎలాంటి కష్టం కలిగిన వెంటనే స్పందించి రైతులకు సంక్షేమ పథకాలు త్వరగా అందేట్టు కృషి చేస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.



### రెండో విడత నోటిఫికేషన్

**పెబ్బేరు,జూలై11,ప్రభాతవార్త:** మండలంలోని 21 పాఠశాలలకు రెండో విడత నోటు పుస్తకాలను జిల్లా కేంద్రం నుండి తక్షణమే తీసుకొచ్చి వెంటనే పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండల విద్యాధికారి జయ రాములు తెలిపారు. జిల్లా కేంద్రం నుండి తీసుకొచ్చిన నోటు పుస్తకాలను మంగళవారం 21 పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పీఆర్‌టీయు వరప్రసాద్, వెంకటాపూర్ జీహెచ్ఎం వరలక్ష్మి , ఎంఎన్ విజయ్ కుమార్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.



### ఫర్టిలైజర్ షాపుల తనిఖీ..

**గండీడ్, జులై 11 ప్రభాతవార్త :** ఫర్టిలైజర్ షాపులను ఎడి మాధవి, డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ షాపులను తనిఖీ చేశారు. రైతు శిక్షణా కేంద్రం నుండి గండీడ్ మండలం అన్ని షాపులను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా వివిధ రిజిస్టర్‌లు,బిల్‌బుక్, లైసెన్స్, పిసిలు పరిశీలించారు. వ్యవసాయాధికారి 11/17/2023 డీలర్లకు కాలం చెల్లిన లేదా గడువు తేదీ పూర్తి అయిన కెమికల్స్ అమ్మిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎఓ ఫణిషా కూడా పాల్గొన్నారు.



### కెజిబివి పాఠశాలకు టీచింగ్ బోర్డు డినేట్ : ఆర్‌వి. శేషు

**ఉండవెల్లి, జులై 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కలుగొట్ల గ్రామంలో కెజిబివి పాఠశాలకు యూత్ ఫర్ పబ్లిక్ టీం అధ్యక్షుడు ఆర్.వి శేషు టీచింగ్ బోర్డు డొనేట్ చేశారు. మంగళవారం టీం సభ్యులు కెజిబివి పాఠశాల వద్దకు చేరుకుని బోర్డు డొనేట్ చేశారు. దీంతో కెజిబివి స్పెషల్ ఆఫీసర్ రాధిక, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీం సభ్యులు రవి, రమేష్, నర్సింలు పాల్గొన్నారు.



## మోకాళ్లపై కూర్చోని కార్మికులు నిరసన



**వనపర్తి టౌన్, జూలై11,ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె మంగళవారం 6వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులు మోకాళ్ల మీద కూర్చోని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, ప్రమాదం జరిగి మరణించిన కుటుంబానికి పది లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 30వేలు ఆర్థిక సాయం అందించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇన్సూరెన్స్ పథకాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచాలని , 8 గంటల పని దినం అమలు చేయాలని, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వనపర్తి మండలంలోని ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్మికులతో పాటు పెద్దగూడెం శ్రీను,చందపూర్ నుండి రామచంద్రయ్యపేట రాజు, సవాయిగూడెం నుండి పెంటయ్య, నాగమ్మతండా హనుమంత్ ు పాల్గొన్నారు.

## ఫార్మేషన్ రోడ్, కాజ్‌వే బ్రిడ్జి నిర్మించాలని మంత్రి నిరంజన్‌రెడ్డికి వినతి



**పెద్దమందడి, జూలై11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మనిగిల్ల గ్రామ రైతులు మంగళవారం రాష్ట వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని కలిసి చౌట చెరువు నుండి నీరేటి గ్రామం వరకు ఫార్మేషన్ రోడ్, చెరువు అలుగు దగ్గర కాజ్ వే బ్రిడ్జి నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి ఈనెల 16వ తేదీలోపు గ్రామాన్ని సందర్శించి 100 శాతం పనులు త్వరలోనే కాజ్‌వే బ్రిడ్జి నిర్మాణం, ఫార్మేషన్ రోడ్డు నిర్మాణాలు పూర్తి చేస్తామని, రైతుల పక్షాన టీఆర్ఎస్ పార్టీ నిలబడుతుందని , రైతుల సంక్షేమమే మా లక్ష్యం అని మంత్రి తెలిపారు. ఒక రోడ్డు త్వరలోనే మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు కొండ రవీందర్ రెడ్డి, మద్దిలేటి, మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, డైరెక్టర్ రామ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, గ్రామ రైతులు దర్గాసత్తి, రాము లు , బోయిని కృష్ణ, సత్యారెడ్డి, పరమేష్, కేశవ్, శ్రీను, మన్యం, భాస్కర్, రాజు, పరమే ష్,సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## రూ.15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభం



**అలంపూర్, జూలై 11 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ గ్రామన వైకుంఠ దామాలు, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పల్లె ప్రగతితో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. కెసిఆర్ పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే కారణమన్నారు. యావత్ భారతదేశంలో వ్యవసాయాన్ని పండగగా మార్చింది ముఖ్యమంత్రి కెసిఆర్ మాత్రమేనని ఆయన చేపట్టిన రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీలు దేశానికే దిక్సూచిగా నిలిచాయన్నారు. కళ్యాణలక్ష్మి,కెసిఆర్ కిట్, కంటి వెలుగు, ఆసరా పింఛన్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు అభివృద్ధిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు.

## లారీ,బైక్ ఢీకొని వ్యక్తి మృతి

**మూసాపేట, జూలై 11 ప్రభాతవార్త :** మూసాపేట మండల పరిధిలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామ 44వ జాతీయ రహదారిపై లారీ, బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. కొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బి. దిలీప్‌గౌడ్ (34) అనే వ్యక్తి అతని బైక్‌పై అడ్డాకుల్ మండలంలోని ప్రైవేట్ స్కూల్లో తన కుమారులకు స్కూల్ బట్టలు ఇప్పించి తిరిగి వస్తుండగా కొమ్మిరెడ్డిపల్లి గ్రామం దగ్గర ముందు వెళ్తున్న లారీ ఢీకొని తీవ్ర గాయాలు కాగా గ్రామస్తులు వెంటనే మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి**



**మద్దూరు, జూలై 11 ప్రభాతవార్త :** మద్దూరు మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల భోజన సమయంలో పాఠశాలకు చేరుకున్న కలెక్టర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకు లను ఆదేశించారు. హాస్టల్‌లో డార్మేంటరీహాల్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. కిచెన్ గదిని పరిశీలించి విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. రోజువారిగా అందించే భోజన మెనూను పరిశీలించి రోజు వారి అందించే ఆహారాన్ని క్రమం తప్ప కుండా మెనూలో ఉన్న వాటిని అందించాలన్నారు. వర్షాకాలం దృష్టాలో ఉంచుకుని హాస్టల్‌లో పరి శుభ్రతలు పాటించలని విద్యార్థులు ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే వైద్యులను సంప్రదించా లన్నారు. వసతి గృహంలో ఉంటూ 7వ తరగతి చదువుతున్న చైతన్య అనే విద్యార్థిని పుట్టినరోజు సందర్భంగా జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకోవాలని అభినందించారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**వనపర్తి క్రైమ్, జూలై11,ప్రభాతవార్త:** అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వనపర్తి పట్టణంలోని నడిమిగేరికి చెందిన నరసింహ (45) అనే వ్యక్తి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కుటుంబ కలహాలే కారణమంటూ పలువురు ఆరోపిస్తున్నారు. నరసింహ మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మృతునికి భార్య శివమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని తండ్రి గోకం స్వామి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కొల్లాపూర్ బహిరంగ సభ వేధిక పరిశీలన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 11 ప్రభాతవార్త:** మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వార్ వన్ సైడ్ కాబోతుందని, కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మరో 20 మంది అగ్ర నాయకులు రాబోతున్నారని టీపీసీసీ కార్యదర్శి వీర్లపల్లి శంకర్, డీసీసీ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణలు స్పష్టం చేశారు. మంగళవారం కొల్లాపూర్‌లో ఈ నెల 20న నిర్వహించనున్న ప్రియాంక గాంధీ భారీ బహిరంగ సభకు సంబంధించి వేదికను పరిశీలించారు. సుమారు 20 మందికి పైగా బడా నాయకులు ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. సభ స్థలాన్ని వేదికను పరిశీలించేందుకు అధిష్టానం ఆదేశాల మేరకు జూపల్లి కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గర పడ్డాయన్నారు. అన్ని వర్గాలు అసంతృప్తితో రగిలిపోతున్నారని, తాజాగా ఖమ్మం సభ కనివని ఎరుగని రీతిలో విజయవంతమైందని, ఇప్పుడు అంతకు మించి కొల్లాపూర్ సభ విజయవంతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎర్ర శేఖర్, సంపత్‌కుమార్, ఓబేదుల్లా కొత్వాల్, అభిలాష్‌రావు, శ్రీహరి తదితరులు ఉన్నారు.

## బోనమెత్తిన పల్లెలు

**చిన్నచింతకుంట, జూలై 11 ప్రభాతవార్త :** ఆషాడమాసంలో గ్రామ దేవతలకు బోనాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. పల్లె ప్రజలు మంగళవారం మండలంలోని ఆయా గ్రామాలలో పోచమ్మ బోనాల పండగను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చిన్నచింతకుంట, లాల్‌కోట, ఉంద్యాల, మద్దూరు, ఎదులాపూర్, ముచ్చింతల తదితర గ్రామాలలో పోచమ్మ బోనాల పండగను అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామాల్లోని మహిళలు కొత్త మట్టికుండకు పసుపు, కుంకుమలతో పాటు వేప మండలతో అలంకరించి మహిళలు తలపై బోనం ఉంచుకుని ఊరేగింపుగా పోచమ్మ దేవత ఆలయానికి చేరుకుని ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు భక్తులు తెలిపారు. పోచమ్మ బోనాల సందర్భంగా ఆయా గ్రామాల్లో పండగ వాతావరణం సంతరించుకుంది.

# నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ..

**- పేద ప్రజల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయం**

**- ఇండ్ల పట్టాల పంపిణీకి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బీరం**

**చిన్నంబావి, జూలై11,ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని పెద్దగడ గ్రామానికి చెందిన అర్హులైన 91 మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం మాట్లాడుతూ.... పేదల సంక్షేమమే పరమావధిగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గ్రామంలోని తిరుమలనాథ స్వామి వారి ఆలయంలో ప్రహారీ గోడ నిర్మాణానికి 15 లక్షల నిధులు మంజూరు చేశామని పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే తిరుమలనాథ స్వామి ఆలయం అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి కోటి రూపాయల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. 10 లక్షలతో బీసీ, హమాలీ సంఘం భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశామని, వారు పనులు ప్రారంభం చేసుకోవచ్చని అన్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లే దారి సరిగ్గా లేదని నా దృష్టికి తీసుకువచ్చారని, 10 లక్షలతో ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. పెద్దదగడ గ్రామం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని గత నాయకులకు గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న సోయి లేదని వాళ్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారంటే ఎలా నమ్ముతామని ఎమ్మెల్యే అన్నారు. కరోనా సమయంలో మీ గ్రామంలో మీ కష్టాలను ఆ రోజు చూసి ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేశామని, కరోనా సమయంలో మీ కష్టాలను చూడని వారు కూడా రోజు ఓట్లు అడగడానికి వస్తారు జాగ్రత్తగా ఉండండి అని వాళ్లకు అధికారం కావాలి కానీ ప్రజల కష్టాలు నష్టాలు అవసరం లేదని అన్నారు. ఎన్నో ఏళ్ల నుండి ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇస్తామని ఎలక్షన్లు వచ్చినప్పుడు మాటలు చెప్పిన వారే కానీ ఇచ్చిన నాయకుడు ఎవరూ లేరని మీరు మా ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చినందుకు మీ రుణం తీర్చుకుంటామని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**– బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు**

సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై గూడెం, కొప్పునూరు గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికలలో బీరం హర్షవర్ధన్‌రెడ్డికి సైనికుల్లా పని చేసి రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటరమణమ్మ, గ్రామ సర్పంచ్ సురేందర్ సింగ్, ఎంపీటీసీ పుష్పావతి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదన్న యాదవ్, ఉమ్మడి మండలాల వ్యవహారాల ఇంచార్జీ పెద్దమారూర్ సర్పంచ్ గోవింద్ శ్రీధర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మహిచంద్ర, చిన్నారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మద్దిలేటి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరా, సింగిల్‌విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, తహసీల్దార్ ఘన్సీరామ్, ఎంపీడీవో రవి నారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు ముందుకురికేనా..!

**ముళ్ల పొదలు జమ్ముతో నిండిన కాలువలు**

**కోతకు గురవుతున్న కాలువగట్లు**

**చిన్నచింతకుంట, జులై 11 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులను సాగునీరందించే గొలుసుకట్టు కాలువలు ఆదరణకు నోచుకోక ముళ్లపొదలు, జమ్ముతో నిండిపోయిన నీటిపారుదల శాఖ అధికారులు వాటిని తొలగించే ప్రక్రియను చేపట్టకపోవడం వల్ల ఆయా చెరువులకు సాగునీరు వెళ్లడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడ్డేమాన్ సమీపంలోని కద్తాల్ నుంచి గొలుసుకట్టు కాలవ మరమ్మతులకు నోచుకోక కాలువల్లో ముళ్లకంప, జమ్ము పేరుకుపోయి సాగునీరు ముందుకు పోకపోవడం వల్ల కాల్వగట్లు కోతకు గురవుతున్నాయని రైతులు వాపోతున్నారు. గతంలో సుమారు కోటిపైగా నిధులతో గొలుసుకట్టు కాలువల మరమ్మతు పనులు చేపట్టారు కానీ గతంలో కురిసిన అకాల వర్షాల కారణంగా అక్కడక్కడ కోతకు గురై గండ్లు ఏర్పడి సాగునీరు వృధాగా వెళ్లి ఘటనలు ఉన్నాయి. కానీ ఇరిగేషన్ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా మరమ్మతు పనులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కద్తాల్ నుండి గొలుసుకట్టు కాలువల ద్వారా చిన్నచింతకుంట,మద్దూరు, అల్లిపూర్ చెరువులకు సాగునీరు వెళ్తుంది. కానీ కాలవల్లో పిచ్చి మొక్కలు, జమ్ము, ముండ్ల కంప ఏపుగా పెరగడంతో సాగునీరు ముందుకు వెళ్లడం లేదని రైతులు తెలుపుతున్నారు.వేసవి కాలంలో కాలువల్లో పిచ్చి మొక్కలు, ముళ్ల కంపలను తొలగిస్తే కాల్వగట్లు కోతకు గురికాకుండా సాగునీరు ఆయా చెరువులకు చేరుకుంటాయని రైతులు తెలుపుతున్నారు. కానీ సాగునీటి శాఖ అధికారులు మాత్రం కాలువల్లో పిచ్చి మొక్కలు ముళ్ల కంపను తొలగించడంపై దృష్టి సారించకపోవడం వల్ల గత ఏడాది ఎర్రగట్టు కాలువలో ముళ్లపొదలు అడ్డుగా రావడంతో సాగునీరు అంతా వ్యవసాయ పొలాల్లోకి వెళ్లిన ఘటనలు ఉన్నాయి. తద్వారా కాలువ గట్లకు గండ్లు ఏర్పడుతున్నాయని ఆయా గ్రామాల రైతులు వాపోయారు.



జమ్ముతో నిండిన కాలువలు

**మట్టిపోసి వదిలేశారు.....** వడ్డేమాన్ సమీపంలోని కద్తాల్ నుంచి గొలుసుకట్టు కాల్వగట్లకు 8 చోట్ల గండ్లు ఏర్పడ్డాయని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ గండ్లను పూడ్చేందుకు ఎనిమిది లక్షల నిధులతో పనులు చేపట్టగా గండ్లను మట్టితో పూడ్చారు. కానీ ఇటీవల కురిసిన ముసురు వర్షాకు గండ్లకు వేసిన మట్టి కోతకు గురైంది. భారీ వర్షాలు వస్తే గండ్లకు వేసిన మట్టి కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. కాల్వ గండ్లకు వేసిన మట్టి ఇరువైపు రాళ్లతో రివీట్ వేస్తే ఎంతటి వర్షానికైనా కోతకు గురి కాదని రైతులు తెలుపుతున్నారు. కానీ నీటిపారుదల శాఖ అధికారులు మాత్రం ఈ పనులపై దృష్టి సారించకపోవడం వల్లే కాంట్రాక్టర్ కాల్వగండ్లకు మట్టిపోసి వదిలేశారు. ఏదేమైనప్పటికి చెరువులకు సాగునీరు అందించే గొలుసుకట్టు కాలువలపై నీటిపారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే కాలువల్లో పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలతో నిండి ఉందని ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు దృష్టి సారించి గొలుసుకట్టు కాలువల్లో పిచ్చిమొక్కలు, ముళ్లపొదలను తొలగించాలని అదేవిధంగా గండ్లకు వేసిన మట్టి ఇరువైపులా రాయితో రివీట్ వేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

# దేవరకద్రలో ఘనంగా పోచమ్మబోనాల వేడుకలు..

**-పోతురాజుల విన్యాసాలు,శివసత్తుల పూనకాల మధ్య భారి ఊరేగింపు**

**-భక్తిపారవశ్యంతో పులకించిన దేవరకద్ర**

**దేవరకద్ర, జూలై 11 ప్రభాతవార్త:** దేవరకద్రలో గ్రామదేవత పోచమ్మబోనాల పండుగను మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.బోనాలపండుగను ప్రతి ఏడాది పట్టణ ప్రజలు కలిసి కట్టుగా సాంప్రదాయ రీతిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున అలంకరించిన బోనం కుండలను తీసుకొని పట్టణ పురవీధుల గూండా పోచమ్మగుడి వద్దకు ఊరేగింపుగా చేరుకొన్నారు.పోతురాజుల విన్యాసాలు,శివసత్తుల పూనకాల మధ్య ఈ బోనాల ఊరేగింపు ముందుకు కదిలింది.పెద్ద బోనం కుండతో అమ్మవారి గుడి చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు.అనంతరం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే బోనం కుండలతో మహిళలు అమ్మవారి గుడి చుట్టు ప్రదిక్షణలు నిర్వహించారు.అనంతరం పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు.దీంతో పోచమ్మగుడి ప్రాంతం జనసంద్రాన్ని తలపించింది.ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు ఈ సారి హైలెట్‌గా నిలిచాయి.వారి విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి.ఉదయం కురుమయాదవులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి పరిగెత్తుకొని పోయి తమతమ గొర్లపై ఆ అంబలిని చల్లుకొన్నారు.ఈ విదంగా అమ్మవారి అంబలిని గొర్లపై చల్లితే గొర్లకు ఎటువంటి రోగాలు రావని వారి విశ్వాసం.బోనాల వేడుక సందర్భంగా అమ్మవారి గుడిని రకరకాల పూలు,వేపాకు తోరణాలు,రంగురంగుల విధ్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.పోచమ్మ అమ్మవారిని కూడ సర్వాంగసుందరంగా అలంకరించారు.దీంతో అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.బోనాల వేడుకతో దేవరకద్ర భక్తిపారవశ్యంతో పులకించిపోయింది.పండుగను పురస్కరించుకొని ఆడపడచులంతా పుట్టింటికి రావడంతో ప్రతి ఇల్లు వారితో కళకళలాడింది.



పెద్దకుండకు పూజలు చేస్తున్న భక్తులు



దేవరకద్రలోని బోనాల ఊరేగింపు

# 16న జిల్లా కేంద్రంలో పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర..

**సిపిఎస్ ఉద్యోగుల పోస్టర్లను విడుదల చేసిన తహసిల్దార్, ఎంపిడిఓ**

**ఇటిక్యాల, జులై 11 ప్రభాతవార్త :** సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎస్ ఉద్యోగులు ఈ నెల 16వ తేదీన జిల్లా కేంద్రంలో చేపట్టే పాత పెన్షన్ సంకల్ప సాధన రథయాత్రలో సిపిఎస్ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని సిపిఎస్ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు, జిల్లా అధ్యక్షులు నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సాధన సంకల్ప రథయాత్రకు సంబంధించిన పోస్టర్లను తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ రాఘవ, సిపిఎస్ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణు, జిల్లా అధ్యక్షులు నాగరాజులు పోస్టర్లను విడుదల చేశారు. పాత పెన్షనన విధానం సాధించేందుకు ప్రతి సిపిఎస్ ఉద్యోగుల పెద్ద ఎత్తున పాత పెన్షన్ విధానం సంకల్ప రథయాత్రకు విచ్చేసి విజయవంతం చేయాలని వారు ఈసందర్భంగా పిలుపునిచ్చారు. అదేవిధంగా ధర్మవరం, కొండేరు గ్రామాలలో ఎంఈఓ రాజు, జిహెచ్‌ఎం సువార్తమ్మ చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేయించారు. కార్యక్రమంలో సిపిఎస్ ఆయా ఉద్యోగులు పాల్గొన్నారు.



పోస్టులను విడుదల చేస్తున్న తహసిల్దార్, ఎంపిడిఓ

# అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధం:డిప్యూటి డిఎంహెచ్ఓ

**ఉప్పునుంతల, జులై 11 ప్రభాతవార్త :** చిన్న కుటుంబం, చింతలేని కుటుంబం అని, అధిక జనాభాతో దేశ ప్రగతికి అవరోధమని అచ్చంపేట డిప్యూటి డిఎంహెచ్ఓ డా. తారాసింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వారి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. కుటుంబ నియంత్రణ, చిన్న చింతలేని కుటుంబ, అధిక జనాభా ప్రగతికి అవరోధం, అధిక జనాభా వల్ల పేదరికం, ద్రవ్యోల్బణంపై అవగాహన కల్పించారు. 1987 సంవత్సరం జులై 11 తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం అని తెలియజేశారు. బాల్య వివాహాలు చేసుకోకూడదని, వివాహం చేసుకున్న వెంటనే పిల్లలు కాకుండా చూసుకోవాలని, ఒకవేళ పుట్టిన బిడ్డకు మరో బిడ్డకు 3సంవత్సరాల వ్యత్యాసం ఉండాలని సూచించారు.అత్యధిక పద్దతులైన ఛాయా,ఈసిపిల్స్ వంటి మాత్రలు అందుబాటులోకి వచ్చాయని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో డిప్యూటి డిఎంహెచ్ఓ డా. తారాసింగ్, స్థానిక వైద్యాధికారిణి డా. స్వప్న, డా. బిక్కు, డా.శివలీల, పాఠశాల హెచ్‌ఎం కట్ట నర్సింహారెడ్డి, ఫార్మాసిస్టు శ్రీనివాసులు,సూపర్‌వైజర్లు శంకరమ్మ, ప్రభావతి, ల్యాబ్ టెక్నిషియన్ మల్లేష్, వైద్య సిబ్బంది రమేష్‌గౌడ్, దేవి, శ్రీనయ్య పాల్గొన్నారు.

# బిటిరోడ్డు తవ్విన రైతులకు నోటీసులు ఇస్తాం..

**ఇటిక్యాల, జులై 11 ప్రభాతవార్త :** మండల కేంద్రం నుండి ఉదండాపురం గ్రామం వరకు ఐదున్నర కి.మీ. మేర 3 కోట్ల 20 లక్షల రూపాయలతో 8 రోజుల క్రితం, చేసిన బిటి రోడ్డును ఉదండాపురం గ్రామ సమీపంలో రైతులు పొలాలలోకి పైపులైన్ కోసం అక్రమంగా అనుమతులు లేకుండా బిటి రోడ్డును తవ్వారు. రైతులు తవ్విన చోట బిటి రోడ్డును తవ్వారు. రైతులు తవ్వినచోట బిటి రోడ్డు దెబ్బతినడంతో పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి పోగా మంగళవారం జిల్లా పంచాయతీరాజ్ ఎస్ఈ శివకుమార్, ఈఈ ఆంజనేయులు డిఈ సలీం కాంట్రాక్టర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ శివకుమార్ ఆదేశిస్తూ వారం రోజుల క్రితం వేసిన బిటి రోడ్డును రైతులు అనుమతులు లేకుండా అక్రమంగా తమ పొలాల్లోకి పైప్‌లైన్ కోసం రోడ్డును తవ్వారని దీంతో రోడ్డు దెబ్బ తిందని ఎందుకు రైతులను బాధ్యులను చేసి వారికి ఉదండాపురం గ్రామ సర్పంచ్ ద్వారా నోటీసులు ఇస్తామని అంతేకాక పాడైపోయిన చోట రైతుల ద్వారా సిసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీరివెంట కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 11, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వ హించారు. ట్రాఫిక్ ఇన్‌చార్జి ఆర్ఎస్సై రమేశ్ సిబ్బందితో కలిసి డ్రైవ్ నిర్వ హించి మైనర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. హెల్మెట్ లేనివారికి ట్రిపుల్ రైడింగ్ చేసినవారు, డ్రంకెన్ డ్రైవ్‌లోపట్టుబడ్డ వారికి కోర్టుకు పంపించారు. మద్యం సేవించి వాహనాలు నడుకూడదని వాహనదారులకు సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టపరంగా నేరమని తల్లిదండ్రులకు సూచించారు. లైసెన్సు లేకుండా వాహనం నడపొద్దని, హెల్మెట్ తప్పని సరి ధరించాలన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు గౌరవం లేదు

**– మద్దిగట్ల నాయకులు బుచ్చిలింగం**

**పెద్దమందడి, జూలై11,ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు గౌరవం లేదని మద్దిగట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బుచ్చిలింగం అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో బీసీ నాయకుడిగా పని చేసిన తాను అక్కడ బీసీలకు సముచిత స్థానం లేదని బీఆర్ఎస్‌లో చేరినప్పటికీ ఇక్కడ కూడా నాయకులు బీసీలను గౌరవించకపోగా అణిచివేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత 8 సం.ల నుండి బీఆర్ఎస్ పార్టీలో చురుకైనా కార్యకర్తగా, నాయకుడిగా ప్రజలకు సేవలందించానని ఆయన తెలిపారు.

## పదోన్నతి పొందిన ఏఎస్సైలకు ఎస్పీ అభినందనలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై11, ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గత 39 సంవత్సరాలుగా సేవలందించి ప్రస్తుతం మహబూబ్ నగర్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న నలుగురు ఏఎస్సై నుంచి ఎస్సైలుగా పదోన్నతులు పొందారు. ఈ సందర్భంగా ఎస్సైలుగా ప్రమోషన్ పొందిన ఎండీ న యీముద్దీన్, గోపాల్‌నాయక్, పి శివయ్య, నజీముద్దీన్‌ను మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ నరసింహ ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇకముందు కూడా మంచిగా సేవలందించి పేరు తెచ్చుకోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు.

## ఇరువర్గాలపై కేసు నమోదు

**ఉండవెల్లి, జులై 11 ప్రభాతవార్త :** కర్నూల్‌కు చెందిన బండారి మల్లికార్జున్, మహేష్, నాగేందర్ ముగ్గురు కలిసి 9వ తేదీ రాత్రి 12గం.లకు మద్యం తాగడానికి పుల్లూరు గ్రామానికి వచ్చి మద్యం తీసుకుని తెలుగు బాబు అనే వ్యక్తి పొలంలో మద్యం తాగుతుండగా అదే సమయంలో తెలుగుబాబు పొలానికి నీళ్లు కట్టడానికి వెళుతుండగా దారిలో కూర్చున్న వాళ్లని పక్కకు జరగమని అడగగా వాళ్లు తాగిన మత్తులో తెలుగు బాబుతో దుర్భాషలాడి, గొడవ పడడంతో తెలుగు బాబు (60)ఆయనకు చేతకాకపోవడంతో వాళ్ల గ్రామానికి చెందిన కుమార్, వెంకన్న, శ్రీనివాస్, నాగరాజు అనే వ్యక్తులను పిలుచుకోవడంతో రెండు గ్రూపులు కొట్టుకున్నారు. ఇరువర్గాలపై ఉండవల్లి ఎస్సై బాలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మూడోరోజు అనిరుధ్‌రెడ్డి పాదయాత్ర

**నవాబ్‌పేట, జూలై 11 ప్రభాతవార్త :** నవాబ్‌పేట మండలంలోని యన్మన్‌గండ్ల నుండి రుద్రారం గ్రామానికి అనిరుధ్‌రెడ్డి పాదయాత్ర చేరుకుంది. ఈసందర్భంగా మహిళలు ఆయనకు హారతులు ఇచ్చి డప్పు చప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అనుమానస్పదంగా గుర్తు తెలియని వ్యక్తి మృతి...



**కల్వకుర్తి, జూలై 11 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో హరికృష్ణ కిరాణం వెనుకభాగంలోని ఖాళీ స్థలంలో అనుమానస్పదంగా గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులకు సమాచారమివ్వడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తిని ఎవరైన గుర్తిస్తే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచార మివ్వాలన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ సహకారంతో దర్గాలో రేకుల షెడ్డు ఏర్పాటు



**కల్వకుర్తి, జూలై 11 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని హజరత్ సయ్యద్ ఖాజా రుక్నోద్దిన్ అవులియా రహమతుల్లా అలయ్ దర్గా ఆవరణలో రూ.1,65,000/-లతో రేకుల షెడ్డును ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ నెల 13న గంధం కార్యక్రమం ఉంటుందని దర్గా నిర్వాహకులు సయ్యద్ సలీం, సయ్యద్ నయిమ్, సయ్యద్ విఖర్‌లు పేర్కొన్నారు. అడిగిన వెంటనే రేకుల షెడ్డును ఏర్పాటు చేసినందుకు ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్‌రెడ్డికి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.